విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 10, మే 2024

సొమ్ము ఒకడిది.. సోకోకడిది..!

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మండలంలోని బందూరు శ్రీధరఘట్ట పంచాయతీలో గురువారం టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు, జనసేన ఇంచార్జ్ మంజునాథగౌడ్ కలసి ప్రచారం నిర్వహించారు.టీడీపీ పాలనలో మంజూరైన ఇళ్లకు వైసీపీ ప్రభుత్వ బోర్డులు పెట్టుకోవడం సిగ్గుచేటని కాలవన్న ఆగ్రహం వ్యక్తపరిచారు. దేవగిరి, ఉప్పరహల్, బందురు ప్రాంతా ల్లో రోడ్‌షో, ఇంటింటి ప్రచారం చేశారు. వైసీపీ ప్రభుత్వంపై కాలవ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ ఐదేళ్లలో కొత్త పెన్షన్లు ఇచ్చిన పాపాన పోలేదని ఆరోపించారు. విద్యుత్ బిల్లులు మాత్రం భారీగా పెంచారని ఆరోపించారు. తిరిగి చంద్రబాబును సీఎం చేస్తా విద్యుత్ చార్జీలు ఐదేళ్ళ పాటు పెంచమని హామీ ఇచ్చారు. కొత్త పరిశ్రమలు రాష్ట్రానికి రావాలన్న, అభివృద్ధి జరగాలన్నా టీడీపీతోనే సాధ్యమన్నారు. అభివృద్ధి, భవిష్యత్ కోరుకునే వారు సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఈనాడు విలేకరిపై వైసీపీ కార్యకర్తల దాడి



విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురువారం మధ్యాహ్నం కళ్యాణదుర్గంలో బస్సు యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కవరేజికెళ్ళిన ఈనాడు విలేఖరి రమేష్‌పై కొందరు వైసీపీ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. మధ్యాహ్నం జగన్ ప్రసంగాన్ని కవరేజ్ చేసి ఇంటికి వెళ్తున్న రమేష్‌పై కొందరు వైసీపీ కార్యకర్తలు గొడవకు దిగారు.తమ ఫోటోలు తీసి పేపర్లో వేస్తావా అంటూ నిలదీశారు. మాటా మాటా పెరిగి విలేకరి చేతిలో ఉన్న సెల్ ఫోన్ లాక్కొని చెంప మీద వాయించారు. మరికొందరు వైసీపీ కార్యకర్తలు ఇద్దరినీవారించి పంపించారు. విలేఖరి రమేష్ శరీరంపై మూగదెబ్బలు బలంగా పడ్డాయి.స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకున్న రమేష్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వైసీపీ కార్యకర్తలు మీడియా ప్రతినిధులపై దాడులను ఖండించిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఆసుపత్రికి వెళ్లి బాధితున్ని పరామర్శించారు. పోలీస్ స్టేషన్కు వెళ్లిన విలేకరిని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఉన్నగా మారుతి చౌదరి పరామర్శించారు. ప్రజాస్వామ్యంలో మీడియాపై దాడులు ఖండించదగ్గ పరిణామమని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈనాడు విలేఖరి పై దాడిని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, రాష్ట్రఅధ్యక్షులు అచ్చంనాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ లు కూడా ఖండించారు.

పోస్టల్ బ్యాలెట్..మెటీరియల్ మేనేజ్మెంట్ స్ట్రాంగ్ రూమ్‌ల తనిఖీ

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ అసెంబ్లీ నియోజకవర్గం లో గురువారం పోస్టల్ బ్యాలెట్స్ మరియు మెటీరియల్ మేనేజ్మెంట్ స్ట్రాంగ్ రూమ్ ను ఉరవకొండ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ తనిఖీ చేశారు. గురువారం పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి 49 ఓట్ల పోలింగ్ నమోదు జరిగినదని ఇప్పటివరకు మొత్తం 2109 మంది ఉద్యోగులు పోస్టల్‌బ్యాలెట్ వినియోగించుకోవడం జరిగిందని జెసి తెలిపారు. అదేవిధంగా మెటీరియల్ మేనేజ్మెంట్ స్ట్రాంగ్ రూమును ఎన్నికల సామాగ్రికి సంబంధించి అన్నింటినీ కూడా జెసి క్షుణ్ణంగా పరిశీలించారు. పార్లమెంట్‌కి సంబంధించి రెండు బ్యాలెట్ యూనిట్లు ఉండటంతో పోలింగ్ కంపార్ట్మెంట్ సైజు పెంచవలనని జెసి తెలిపి ఉన్నారు.

గర్భిణీ స్త్రీలకు పరీక్షలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం డా.వెంకటేష్‌నాయక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్ నాయక్ 40 మంది గర్భిణి స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వారికి చేయవలసిన రక్తపరిక్షలు బిపి లాంటి పరీక్షలు చేసి మందులు మాత్రలు అందచేశారు. అనంతరం ఒక సమావేశం నిర్వహించి వారికి ఆరోగ్య అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిహెచ్‌వో నాగరంగయ్య మాట్లాడుతూ గర్భిణీలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వేళకు సరిగా పోషకాహారం తీసుకోవాలని తగినంత విశ్రాంతితో పాటు తగిన వ్యాయమం చేయాలని డాక్టర్ల సలహాలు సూచనలు తప్పక పాటించాలని సూచించారు.రాకెట్ల ఆరోగ్య కేంద్రంలో కాన్పులు చేస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది సునీత జినాతున్నీసా, రాణీ, ఫార్మసీస్ట్ మంగమ్మ,భగవాన్ దాస్ పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి వార్డును సందర్శించిన డీఎంహెచ్‌వో



విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి లోని కుష్టు వ్యాధి వార్డు విభాగంలో పెచ్చులూడిన భవనాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా . ఈ.బి. దేవి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు అక్కడ ఇన్ పేషంట్లు గా చేరుతున్న వారి వివరాలు మరియు నెల వారీగా వున్న పేషంట్ల వివరాలు అలాగే ఓ.పీ సంఖ్య ఇక్కడ అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. తదుపరి పెచ్చులూడిన వార్డు యొక్క స్థితి గతుల గురించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెంట్ తో చర్చించి తగిన వసతులు అక్కడి ప్రాంగణం లో కల్పించాలని కోరుతామని తెలిపారు. అక్కడున్న ఓ.పీ వ్యాధి గ్రస్తుల్ని పరామర్శించి వారికి అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా అక్కడ విధుల్లో ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ ను మైక్రో స్కోపీ పరీక్షలు మరియు ఇతర పరీక్షలు మెరుగ్గా చేయాలని సూచించారు. డ్యూటీ నర్సులను వ్యాధి గ్రస్తులను ఆదరించి ఆప్యాయంగా సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెడికల్ ఆఫీసర్ డా.శివారెడ్డి, మరియు న్యూక్లియర్స్ మెడికల్ ఆఫీసర్ డా.గంగాధర్ రెడ్డి, వారి సిబ్బంది, సూపరింటెంట్ విజయ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

పేదల కోసం పోరాడే సీపీఐకి మద్దతు ఇవ్వండి

సీనియర్ న్యాయవాది ఐ రవీంద్రనాథ్ అభ్యర్థన

విశాలాంధ్ర బ్యూరో- అనంతపురం: 2024 సార్వత్రిక ఎన్నికల్లో పేదబడుగు బలహీన వర్గాల తరఫున పార్ల మెంటు, అసెంబ్లీలోపల పోరాడే ఇండియా కూటమి అభ్య ర్థులకు ఓటు వేసి గెలిపించాలని సీనియర్ న్యాయవాది సీపీఐ సీనియర్ నాయకుడు ఐ.రవీంద్రనాథ్ ఓటర్లను అభ్యర్థించారు.గురువారం అనంతపురం నగరంలో ఇండి యా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జాఫర్ తరఫున పలు కాలనీలో ప్రచారం నిర్వహించారు. సీపీఐ కార్యకర్తలు, న్యాయవాదులతో కలిసి ఆయన ఇంటింటా తిరిగి కర పత్రాలు పంచుతూ ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజా స్వామ్యంలో పేదల పక్షాన నిలబడే సీపీఐ సిపిఎం వామ పక్ష భావజాలం కలిగిన అభ్యర్థులను అసెంబ్లీకి పార్లమెంటుకు పంపాలని అప్పుడే పేదవాడి మనోభావాలకు విలువ ఉంటుందన్నారు. నోటు తీసుకుని ఓటు వేస్తే ఐదేళ్ల భవిష్యత్తు అంధకారమవుతుందని గుర్తు చేశారు . పాలక పక్షాలు అవలంబిస్తున్న ప్రజల వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. మతతత్వ బిజెపిని కేంద్ర ప్రభుత్వానికి వంత పాడుతున్న రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలన్నారు. ప్రచార కార్యక్రమంలో అనంతపురం అర్బన్ అసెంబ్లీ అభ్యర్థి జాఫర్ సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె. రాజారెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రమణయ్య, లింగమయ్య నగర కార్యదర్శి శ్రీరాములు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ రాజేష్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నాగరాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుల్లాయిస్వామి సిపిఐ నగర సహాయ కార్యదర్శి అల్లిపిరా ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు చిరంజీవి కృష్ణుడు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రమణయ్య సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఎలుట్ల నారాయణ స్వామి, రామాంజి,చందు బాషా,గాధి లింగంప్పా,వి.కె.కృష్ణుడు, సుందర్ రాజు,మున్నా, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ,శ్రీకాంత్,షకీల్ ఆనంద్, రాజేష్,ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ నాయకులు వంశీ, నరసింహా, హరికృష్ణ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాత, శిశు మరణాలను నివారించాలి-డీఐవో డాక్టర్ యుగంధర్

విశాలాంధ్ర-ఉరవకొండ: మాత శిశు మరణాలను పూర్తిగా నివారించడానికి వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యాధుల నివారణలకార్యక్రమాల అధికారి డా. (డిఐఓ) యుగంధర్ తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వాసుపత్రి (సిహెచ్సి)లో పీపీ యూనిట్‌లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం ఆయనమాతాశిశు సంరక్షణసేవలో వినియోగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆయన సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాతా శిశు సంరక్షణ సేవలను ఏవిధంగా నిర్వహిస్తు న్నారో అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మరియు ఆశా కార్యకర్తలు ఆరోగ్య పరిరక్షకులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మాతాశిశు సంరక్షణ యొక్క సేవలు అందించాలని తెలిపారు. పిల్లలకు అన్ని రకాలైన వ్యాధి నిరోధక టీకాలను వేయాలని ఆదేశించారు. మాత, శిశు మరణాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పిపి యూనిట్ వైద్య అధికారులుడా.వనిత, షాహిదా, పాల్తూరు పీహెచ్సీ ఎంవో డాక్టర్ బి.అరుణ్‌కుమార్, జిల్లా కార్యాలయ ఎంపీహెచ్ ఈఓ శ్రీరాములు,లక్ష్మన్న, యశోద,హేమలత, హెల్త్ ఎడ్యుకేటర్ సుబ్రమణ్యం,తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలోకి 15 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి కాలనీకి చెందిన 15 కుటుంబాలు టీడీపీని వీడి బాల రమేష్ బాబు ఆధ్వర్యంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో వైసీపీ లోకి చేరారు. పార్టీలో చేరిన కె .కాజా అలీబాషా ,షరీఫ్,ఎస్.కాజా,వెంకటేష్, ఆంజనేయులు ,షేక్ బాషా,రవి,లంకేష్, జీవన్. ఎస్.యూనిస్ లకి కేతిరెడ్డి పెద్దా రెడ్డి వైసిపి కండవా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో వైఎస్‌ఆర్సిపి తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గెలుపుకి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరూరు బ్రహ్మారెడ్డి, లారీ ఓనర్ మహబూబ్ బాషా, యువ నాయకులు బాలచైతన్య, భాస్కర్ రెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేనేతలకు అండగా నిలిచిన జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

విశాలాంధ్ర-ఉరవకొండ: చేనేత రంగాన్ని అన్ని విధాలా ఆదుకుని చేనేత కుటుంబాలను అభివృద్ధిలోకి తీసుకువచ్చింది నాడు- వైయస్ రాజశేఖరరెడ్డి అయితే నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే నని ఉరవకొండ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. గురువారం స్థానిక తొగటవీర క్షత్రియ కల్యాణ మండపంలో ఉరవకొండ చేనేత కులాల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో చేనేత అభివృద్ధికి తీసుకున్న చర్యలను ప్రతి చేనేత కుటుంబానికి జరిగిన మేలును వివరించారు. వైయస్ జగన్ సంక్షేమ పథకాలు పొందిన ప్రతి చేనేత కార్మికుడు బ్రాండ్ అంబాసిడర్ గా మారి ప్రచారం చేయాలన్నారు. చేనేత కార్మికుల పిల్లలు నేడు ఇంజనీర్లు, డాక్టర్లుగా మిగిలిన ఉన్నత విద్యకు సంబంధించి పలు కోర్సులు చదవగలుగుతున్నారంటే అందుకు ప్రధాన కారణం నాడు వైయస్సార్ ప్రవేశపెట్టిన ఫీజు రీయంబర్స్ మెంట్. అదే విధంగా కార్మికుల సమస్యలను అనేకం పరిష్కరించారన్నారు. చేనేత మగ్గాలను ఆధునీకరించేందుకు కూడా సహాయం అందించారన్నారు. చేనేత సహకార సంఘాలను కూడా శక్తివంతం చేశారన్నారు. ఎన్నికలప్పుడు నేతన్నలకు చెప్పిన మాట నెరవేరుస్తూ జగన్ గారు అనేక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. మొట్టమొదటిసారిగా 2019లో మన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సీఎం జగన్ పుట్టిన రోజు నాడు డిసెంబరు 21 తేదీన వైయస్ఆర్ నేతన్ననేస్తం తీసుకొచ్చారని వివరించారు. ఆ రోజు నుంచి నేతన్నలకు తోడుగా నిలబడ్డారాన్నారు. నేతన్నలకు అండగా నిలబడుతూ.. వారికి సామాజిక ఫింఛన్ల రూపంలో 50 ఏళ్లకే పింఛన్లు మంజూరు చేసి ఆదుకున్నారని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వంలో ఐదేళ్లకి కలిపి చేనేతలు కోసం ఇచ్చిన రూ.450 కోట్లు ఎక్కడ ? జగన్ గారి ప్రభుత్వంలో 50 నెలల కాలంలోనే రూ.3706 కోట్లు ఎక్కడా ? ఆలోచన చేయండనీ విశ్వేశ్వరరెడ్డి కోరారు. ఉరవకొండ పట్టణంలోని చేనేతల ఉపాధి, నైపుణ్యాభివృద్ధి కోసం రెండు క్లస్టర్లు మంజూరు చేయించిన ఘనత కూడా తమదే అన్నారు. ఇళ్ల స్థలాలు, ఇండ్లు మంజూరు విషయంలో కూడా చేనేతలకు అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. అందుకే చేనేతల కుటుంబాలకు న్యాయం చేసాము కాబట్టే వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి ఆశీర్వదించమని అడుగుతున్నామని చెప్పారు. మరలా అధికారంలోకి వస్తే చేనేత కుటుంబాల జీవితాల్లో మరిన్ని వెలుగులు నింపుతామని విశ్వేశ్వరరెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చేనేతలతో పట్టు వైస్సార్సీపీ చేనేత విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల జీవనాడి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ పనులు నిలిపిన ద్రోహి సీఎం జగన్

విశాలాంధ్ర- కళ్యాణదుర్గం: రాయదుర్గం, కళ్యాణ దుర్గం నియోజకవర్గాల రైతుల జీవనాడి కుందుర్పి బ్రాంచ్ కెనాల్, బిటిపి కెనాల్ పనులు ఆపి రైతుల ద్రోహిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిలిచిపోయారని రాయదుర్గం ఎమ్మెల్యే,బిజెపి నాయకుడు కాపు రామచంద్రారెడ్డి, కళ్యాణ దుర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఆరోపించారు గురువారం స్థానిక ప్రజా వేదిక ఆవరణంలో మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్ తో కలిసి వారు మీడియాతో మాట్లాడారు. బీటీ ప్రాజెక్టుకు నీటిని తరలించే కాలువ పనులు ఆపించింది రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, పనులు జరుగుతున్న బీటీపీ ప్రాజెక్టును నిలిపివేయాలని ప్రభుత్వానికి లేఖ రాసి ఈ ప్రాంత ప్రజలకు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ద్రోహం చేశారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పనులు ఆపించినా కళ్యాణదుర్గం మంత్రి ఉష శ్రీచరణ్ కనీసం నోరు విప్పలేదు. కళ్యాణదుర్గం నియోజకవర్గానికి వైసీపీ మంత్రి.. రాప్తాడు ఎమ్మెల్యే తీవ్ర ద్రోహం చేశారు.కాపు రామ చంద్రారెడ్డి మాట్లాడుతూ బీటీ ప్రాజెక్టు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్న జగన్ ఎప్పుడూ పట్టించుకోలేదు.మాట తప్పను మడమ తిప్పను అన్న జగన్ మాట తప్పాడు మడమ తిప్పాడు..ఇవాళ్టి సభలో జగన్ కనీసం బీటీపీ ప్రాజెక్ట్ పై మాట్లాడలేదు... ప్రాజెక్టుకు నీళ్లు తీసుకురావాలనే ఉద్దేశము జగన్ కు ఏ కోశానా లేదు. బీటీపీ ప్రాజెక్టు గురించి మాట్లాడకుండా కళ్యాణదుర్గం ప్రజలను జగన్ మరోసారి మోసం చేస్తున్నారు. నీటి ప్రాజెక్టు పూర్తయి కళ్యాణదుర్గానికి, రాయదుర్గానికి నీళ్లు రావాలంటే తెలుగుదేశం అభ్యర్థులను గెలిపించుకోవాలి. కళ్యాణదుర్గంలో తెదేపా అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు, రాయదుర్గంలో కాలవ శ్రీనివాసులను గెలిపించుకుంటే ఈ రెండు నియోజకవర్గాలు సస్యశ్యామలం అవుతాయి. కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాలకు న్యాయం చేయకుండా కేవలం మాటలు చెప్పి అన్యాయం చేసిన జగన్మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాలని, కేవలం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థులు అయిన కాలవ శ్రీనివాలు, అమిలినేని సురేంద్ర బాబు లను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని అభ్యర్థించారు. ఎమ్మెల్సీ ఇక్బాల్ మాట్లాడుతూ ముస్లిం రిజర్వేషన్లు తీసేస్తాడని ఈ ముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పదం.. బీజేపీ వాళ్ళ్ ఎక్కడా కూడా రిజర్వేషన్లు తొలగిస్తామని చెప్పలేదు.. ఈ చేత కానీ ముఖ్యమంత్రి కూటమికి భయపడి తన ఓటమి కాయమని ఇలా ముస్లిం ల ఓట్లు చీల్చాలనుకోవడం చాలా దారుణం.. ప్రజలకు ఏమి చేయాలో తెలియక ఏదో ఒకటి చెప్పాలని ఇలా మాట్లాడుతున్నాడు.. ఇక్కడ తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థులు అమిలినేని సురేంద్ర బాబు, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ లను మంచి మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో కళ్యాణ్ దుర్గం మున్సిపల్ మాజీ చైర్మన్ రమేష్ బ్రహ్మసముద్రం టిడిపి మండల కన్వీనర్ శ్రీరాములు పాల్గొన్నారు.

పోలింగ్ కు ముందు చివరి గంటలే అత్యంత కీలకం-జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి డా.వినోద్ కుమార్

విశాలాంధ్ర-అనంతపురం: అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో గురువారం సాధారణ ఎన్నికలు - 2024 సంబంధించి పోలింగ్ కు ముందు చివరి 72 గంటల ప్రోటోకాల్, తదితర అంశాలపై జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ లతో కలసి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్.వి (ఐఏఎస్) పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ కు ముందు చివరి 72 గంటలు అత్యంత కీలకమైనదన్నారు. ఓటర్లు పండుగ వాతావరణంలో, ఉత్సహంతో ముందుకు వచ్చి అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల కోసం అత్యంత పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల పోలింగ్ కు ముందు చివరి 72 గంటలు ఏం చేయాలి, ఏం చేయకూడదు, అనుమతులపై అభ్యర్థులకు చాలా సందేహాలు వస్తాయని, ఎన్నికలవేళ జిల్లాలో ఎఫ్.ఎస్.టిలు, ఎస్.ఎస్.టిలు యాక్టివేట్ చేయడం జరిగిందని, ఆ టీంలు వాహనాల తనిఖీ చేస్తున్నారని, ఎటువంటి డాక్యుమెంట్లు లేకుండా 50 వేలకు పైబడి డబ్బు తీసుకెళుతున్నట్లయితే నగదు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. తీసుకెళ్తున్న నగదు ఎలాంటి ప్రలోభాలకైనా వాడుతున్నట్లయితే సీజ్ చేయడంతో పాటు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేస్తారన్నారు. ఎలాంటి కర్రలు లాంటివి కూడా రవాణా చేసేందుకు వీలు లేదన్నారు. స్టార్ క్యాంపైనర్లు లక్ష రూపాయల పైబడి తీసుకెళ్తున్నట్లయితే అది కూడా సీజ్ అవుతాయన్నారు. జిల్లాలో ఉన్న 32 బ్యాంకులపై నిఘా పెట్టామని, పది లక్షల పైబడి ఏ ట్రాన్సాక్షన్ జరిగినా, లక్ష పైబడి ఏ ట్రాన్సాక్షన్ జరుగుతున్నా ఎన్నికల వ్యయ పరిశీలకులకు జాబితా ఇవ్వాలని ఆదేశాలు వచ్చాయన్నారు. యూపీఐ పేమెంట్లపై కూడా నిఘా ఉంచడం జరిగిందన్నారు. జిల్లాలోని నియోజకవర్గంలో నియోజకవర్గ ఓటర్ తప్ప ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఉంటే బయటికి పంపించే ప్రక్రియ మొదలవుతుందన్నారు. అలాగే మ్యారేజ్ హాల్, కమ్యూనిటీ హాల్, షాదీఖానా లాంటివాటిని కూడా ట్యాప్ చేయడం జరిగిందని, ఎవరు వస్తున్నారు, ఏం చేస్తున్నారు, ఎలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారులాంటివన్నీ తహసిల్దార్లు పరిశీలిస్తున్నారన్నారు. ఎక్కడైనా నగదు, ఇతర వస్తువులు పంపిణీ చేస్తే ఎఫ్ఐఆర్ నమోదు అవుతుందన్నారు. జిల్లాలో చాలా పగడ్బందీగా ఎన్నికల నిర్వహణ చేయడం జరుగుతోందన్నారు. రాత్రిపూట తనిఖీలను పెంచామని, ర్యాండమ్ గా తనిఖీలు జరుగుతుంటాయన్నారు. ఎన్నికల కోసం జిల్లా కంట్రోల్ రూమ్, నియోజకవర్గ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామని, ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా వాటికి ఫోన్ చేసి తెలియజేయవచ్చన్నారు. అనుమతులకు సంబంధించి పోలింగ్ వేళ 48 గంటలు సైలెన్స్ పీరియడ్ అని, ఈనెల 13వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఎన్నికల పోలింగ్ పూర్తి అయితే అక్కడ నుంచి 48 గంటలు ముందుకు తీసుకుంటే 11వ తేదీ సాయంత్రం 6 గంటల తర్వాత ఎటువంటి క్యాంపెయిన్, ర్యాలీలు, రోడ్ షో గానీ ఉండవని, వాటికి 6 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. అభ్యర్థుల వాహనాలకు ఇచ్చిన అనుమతి 6 గంటలకు మాత్రమే ఉంటుందన్నారు. ఎన్నికల కోసం కేంద్ర బలగాలు కూడా వస్తున్నాయని, పోలీస్ వారు జనరల్ లా అండ్ ఆర్డర్ చూసుకుంటే కేంద్ర బలగాలు స్ట్రాంగ్ రూము, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను విజిట్ చేస్తారన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై నిఘా పెట్టడం జరిగిందని, వాటికి వెబ్ క్యాస్టింగ్, వీడియోగ్రఫీ, మైక్రో అబ్జర్వర్, సిపిఎఫ్ లాంటి నాలుగు మెజర్స్ ఉంటాయని, జిల్లాలో 100 శాతం వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నామన్నారు. జిల్లాలో 2,236 పోలింగ్ కేంద్రాలు ఉంటే ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ వెబ్ క్యాస్టింగ్ లో కవర్ చేస్తున్నామని, పోలింగ్ కేంద్రం లోపల, బయట వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నామని తెలిపారు. ఒక ప్రాంతంలో నాలుగు పోలింగ్ స్టేషన్ల కన్నా ఎక్కువ ఉన్న 118 ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు పెట్టి కంట్రోల్ రూమ్ నుంచి మానిటర్ చేస్తామన్నారు. ప్రతి యాక్టివిటీ కూడా కవర్ చేస్తున్నామని, ఎవరైనా ఎటువంటి గొడవలు చేసినా ఎనిమిది పది నిమిషాల్లోపే ఆ ప్రాంతానికి చేరుకుంటామని, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్సైజ్ కి సంబంధించి డ్రై డే ఇప్పటికే ప్రకటించామని, పోల్ డే మరియు కౌంటింగ్ డే లను డ్రై డేగా ప్రకటించడం జరిగిందన్నారు. పోలింగ్ కు 48 గంటలు డ్రై డే ఉంటుందన్నారు. ఎటువంటి ఆయుధాలు, గన్స్ లాంటివి పోలింగ్ కేంద్రం వద్ద తిరగడానికి వీలు లేదన్నారు. పోలింగ్ జరుగుతున్న రోజు 200 మీటర్ల దూరం వరకు ఎటువంటి యాక్టివిటీ చేయరాదని, పోలింగ్ కేంద్రానికి రెండు వందల మీటర్ల దూరం బయటనే రాజకీయ పార్టీలు ఎలక్షన్ బూత్ పెట్టుకోవాలనుకుంటే పెట్టుకోవచ్చన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎలక్షన్ సంబంధిత అధికారులు, అబ్జర్వర్లు, ఎలక్షన్ రిలేటెడ్ పోలీస్ అధికారులు తప్ప పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల ఎవరూ ఫోన్ తీసుకురావడానికి వీలు లేదన్నారు. ఎవరైనా తీసుకొస్తే ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మీడియాకు సంబంధించిన 254 మందికి ఎన్నికల కమిషన్ ఆథరైజేషన్ లెటర్లు ఇవ్వడం జరిగిందని, వారు పోలింగ్ కేంద్రం వద్దకి వెళ్ళొచ్చని, అక్కడ జరుగుతున్న ప్రక్రియను చూడొచ్చని, బూతు లోపల ఫోటో, వీడియోగ్రఫీ చేయడానికి వీలు లేదన్నారు. ఓటర్లను ఒక పార్టీకి చెందిన సపోర్టర్లు వారి ప్రాంతం నుంచి టాక్సీ, బస్సు, లారీలాంటివి పెట్టి తీసుకురావడానికి వీలులేదని, అలాచేస్తే వారిపై కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. ఓటర్లంతా స్వేచ్ఛగా వచ్చి వారే ఓటు వేస్తారన్నారు. ప్రయివేటు వాహనంలో ఫ్యామిలీ వారిని తీసుకెళ్లే వారు స్వేచ్ఛగా జిల్లాలో తిరగొచ్చని, అత్యవసర సేవల కింద అంబులెన్స్, ఎలాక్ట్రిసిటీ, మిల్క్ వ్యాన్స్ స్వేచ్ఛగా తిరగొచ్చన్నారు. 20 లక్షల మంది ఓటర్ లకు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ లు పంపిణీ చేశామన్నారు. సీ-విజిల్ యాప్ ని ప్రజలు ఉపయోగించాలని కోరారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సంబంధిత పిహెచ్సికి యాడ్ చేశామని, అన్ని చోట్లా ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఐసిడిఎస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, ఆధార్ కార్డ్, ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఏ జాబ్ కార్డ్, బ్యాంక్ /పోస్టాఫీసు జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్‌బుక్‌లు, ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్,ఎన్ పి ఆర్ కింద ఆర్ జి ఐ జారీ చేసిన స్మార్ట్ కార్డ్, భారతీయ పాస్‌పోర్ట్, తదితర 12 రకాల గుర్తింపు కార్డులు చూపించి ఓటు వేయవచ్చన్నారు. పోలింగ్ పూర్తి అయ్యేవరకు ఎలాంటి ఎగ్జిట్ పోల్స్ ప్రచురించేందుకు వీలు లేదన్నారు. అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈనెల 12వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 13వ తేదీన ఎన్నికల పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుంచి సాయంకాలం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, %ా% మైనస్ 2 రోజు నుంచి %ా% ప్లస్ 1 రోజు వరకు సెక్షన్ 144 ప్రకారం ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఐదు మందికన్నా ఎక్కువ గుమిగూడదన్నారు. పోలింగ్ కేంద్రంలో ఓటరు ఓటు వేసిన తర్వాత ఇంటికి వెళ్లాలని, ఎక్కడ సమూహంగా ఉండడానికి వీలులేదన్నారు. సిఆర్పిసి 144 ప్రకారం ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు. పోల్డ్ ఈవీఎంలు జేఎన్టీయూకి వచ్చిన తర్వాత అభ్యర్థులు, వారు నియమించిన ఏజెంట్లకి ఐడి కార్డులు ఇవ్వడం జరిగిందని, వారిని మాత్రమే లోపలికి పంపించడం జరుగుతుందన్నారు. జేఎన్టీయూలో కూడా సెక్షన్ 144 అమలు జరుగుతోందని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు, ఎన్నికల అబ్జర్వర్ల ఆధ్వర్యంలో డీటెయిల్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ ఎన్నికలను స్వేచ్ఛగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల కోసం అవసరమైన సిబ్బందిని నియమించామని, ఎలాంటి గొడవలు, హింస లేకుండా ఎన్నికల నిర్వహణ కోసం చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికల్లో ఏవైనా గొడవలు చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోసం సరిపోయేంత సిఎపిఎఫ్ బలగాలు వచ్చాయని, జిల్లాలో అన్ని ప్రాంతాల్లో ఓటు వేసేందుకు అవసరమైన నమ్మకం కలిగేలా పల్లె నిద్ర, ఫ్లాగ్ మార్చ్, వాహనాల తనిఖీ లాంటి కార్యక్రమాలు, ఎఫ్.ఎస్.టి ల ద్వారా తనిఖీలు చేస్తున్నామన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ప్రజాస్వామ్యంలో ఒక పండుగలా ఎన్నికల నిర్వహణకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా స్వీప్ యాక్టివిటీలలో భాగంగా ఎలక్షన్ మస్కట్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లాలో ఏపీ పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ టర్నవుట్ తక్కువ ఉందొ అక్కడ నా ఓటు.. నా బాధ్యత అంటూ స్టిక్కర్స్ ని అతికించడం జరుగుతుందని, పోలింగ్ రోజు ఓటర్లు అంతా తరలివచ్చి ఓటు వేయాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మధుసూదన్, నోడల్ అధికారులు లలితా బాయి, రఘునాథ్ రెడ్డి, బసవరాజు, సెబ్ అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ మంగు శ్రీరామ్, విజిలెన్స్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ బాలకృష్ణ, ఎన్నికల సూపరింటెండెంట్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 10, మే 2024

పేదల జీవితాల్లో వెలుగులు నింపే కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

విశాలాంధ్ర-పెనుకొండ: పేనుకొండ నగర పంచాయతీ నందు గురువారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కేటి శ్రీధర్ ఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నరసింహులు మరియు సీపీఐ, సిపిఎం ,నాయకులు కలసి కాంగ్రెస్ పార్టీని గెలిపించండి అని విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. మొదటగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి తోటగేరే, కృష్ణదేవరాయల సర్కిల్, దర్గా సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా బోయపేటలోని వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి అనంతరం దర్గాలో పూజలు నిర్వహించి పట్టణమంతా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థి నర్సింహులకు ఎంపీ అభ్యర్థి సమద్ షాహిన్ కి ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కేటీ శ్రీధర్ మాట్లాడుతూ పేదల ఇంట్లో వెలుగులు రావాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించండి పిలుపునిచ్చారు కాంగ్రెస్ పార్టీ అజెండాలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పొందుపరచామని, అలాగే లౌకిక పార్టీలతో కలిసి జతకట్టి ఉమ్మడి కూటమిగా ప్రచారంలో దూసుకు వెళు తున్నామని ఆయన తెలిపారు. ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకం కింద లక్ష రూపాయలు అందే విధంగా అజెండా పొందుపరిచామని, ప్రత్యేక హెూదా రైతు రుణమాఫీ పెన్షన్ 4000 రూపాయలు ఉచిత విద్య ఇల్లు లేని వారికి ఇల్లు తదితర సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశ పెట్టమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పోలవరం పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ,నాయకులు సిపిఎం ,నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకాష్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, గంగాధర్, గోవిందప్ప, నిస్సార్ అహమ్మద్, నరహరి, నరసింహులు, నాగమణి, శంకరప్ప, తదితరులు పాల్గొన్నారు.

చేనేత పరిశ్రమను కాపాడుకోవాలంటే ఓటు హక్కును తప్పక వినియోగించుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరంలో చేనేత పరిశ్రమలు కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని ఏపీ చేనేత కార్మిక సంఘం సిపిఎం, సిపిఐ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో విలేకరులతో సిపిమ్, ధర్మవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మధు, సిపిఎం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నేడు చేనేత పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయిందని చేనేత కార్మికులకు కనీస వేతనము లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. అంతేకాకుండా చేనేత కార్మికులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతూ మరోపక్క భవన కార్మికులుగా ఆటో కార్మికులుగా ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా చేనేత పరిశ్రమలు కుదురుకోవడానికి పవర్ లూమ్స్ ధర్మవరం జోన్లోకి రావడం వల్ల ఇలాంటి పరిస్థితి ఏర్పడడం దారుణమని తెలిపారు. ఇప్పటికే ఒకపక్క అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీ అనేక రూపాల్లో సంక్షేమాలు అభివృద్ధిలో మాట్లాడుకుంటున్నారు తప్ప, చేనేత కార్మికుల్ని ఏ విధంగా కాపాడాలని ఏ ఒక్కరు కూడా మాట్లాడే పరిస్థితి కనపడటం లేదని తెలిపారు. కావున ఈనెల 13వ తేదీన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు వెంకటస్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి రవి కుమార్, సహాయ కార్యదర్శి రమణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఓట్లపై ఉన్న శ్రద్ధ గ్రామీణ రహదారులపై ఎందుకు లేదాయే..!

విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: మా పార్టీ గుర్తుకు ఓటు వేయండి, అది చేస్తాం ఇదిచేస్తామంటూ అబద్దాల మాటలు చెప్పి ఎన్నికల తర్వాత ఏళ్లు గడచిన ఆ పల్లెల్లో అభివృద్ధికి అడుగులేయడానికి మాత్రం గుర్తుకు రావడం లేదు. ఓట్లు అడిగే ముందు గ్రామీణ రహదారులు నాయకులకు కనబడవా, మండలంలో ప్రస్తుతం ఎస్.ముదిరెడ్డిపల్లి, కమ్మయ్యగారిపల్లి, పెద్దనపల్లి, చిన్నన్నపల్లి, తమ్మినాయనపల్లి, తదితర గ్రామాలలో రహదారులు అభివృద్ధికి నోచుకోలేక, ప్రజలు ఇబ్బందులు పడిన సంఘటనలు లేకపోలేదు ఈవిషయంపై పలుమార్లు ప్రజాప్రతినిధులకు ఉన్నతాధికారులకు తెలియజేసినను బూడిదలో పోసిన పన్నీర్ అయింది, ప్రస్తుతం నాయకులు ఓటర్లే మాదేవుళ్ళు ప్రజలే మాకుటుంబమని, కళ్ళు బుల్లి మాటలు చెప్పే పాలకులు పల్లెలపై పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం చేయడం పట్ల మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, గతంలో వేసిన రహదారులే అప్పటినుంచి ఇప్పటివరకు కంకరతో దర్శనమిస్తున్నాయని వాపోతున్నారు మారుమూల గ్రామాల్లో మాత్రం చేసింది ఏమిటని ఓటర్లు గుర్తు చేస్తున్నారు, రహదారుల కోసం పలుమార్లు విన్నవించిన చేసింది శూన్యమే. దీంతో ఆయా గ్రామాలలో రవాణా సౌకర్యం లేక విద్య బుద్ధులు నేర్చుకోవలసిన విద్యార్థులు విద్యకు దూరం కావలసి వస్తుంది,. వైద్య సేవల కోసం వర్షాకాలంలో కనీసం 108 గ్రామాల్లోకి వచ్చేకి ఇబ్బంది పడిన సంఘటనలు లేకపోలేదుఐదేళ్లకు ఓసారి మీగ్రామాలకు నేననే పాలకలను వదిలేసి అభివృద్ధి అనే ప్రశ్నతో అభ్యర్థులను హెచ్చరిస్తేనే భవిష్యత్తుకు అభివృద్ధి జరుగుతుందని ఆయా గ్రామాల ప్రజలు చర్చలు జరుగుతున్నట్లు వినికిడి, వినని పాలకులను వదిలేసి ప్రశ్నతో హెచ్చరిస్తేనే భవిష్యత్తుకు అభివృద్ధి జరుగుతుందని ఓటు అడిగే ప్రతి నాయకుడికి కాగితం ఇవ్వాలని.. సిద్ధమైనట్లు తెలుస్తుంది. అయితే మండలంలో రహదారులు వేయని నాయకుని వెంట వెళతారో లేక అనుకూలమైన రహదారి ప్రయాణానికి ప్రశ్నిస్తారో ఓటు వేసే ప్రజలే నిర్ణయించుకోవాలి.

ఓట్లు అడిగే ముందు గ్రామీణ రహదారులు కనపడవా...!

విశాలాంధ్ర-చిలమత్తూర్‌రూరల్: మాపార్టీ గుర్తుకు ఓటు వేయండి, అది చేస్తాం ఇది చేస్తాం అంటూ అబద్ధాల మాటలు చెప్పి ఎన్నికల అయిన తర్వాత ఏళ్లు గడచినప్పటికీ ఆపల్లెల్లో అభివృద్ధికి అడుగు లేయడానికి మాత్రం గుర్తుకు రావడం లేదు. ఓట్లడిగే ముందు గ్రామీణ రహదారులు నాయకులకు కనబడవా, మండలంలో ప్రస్తుతం ఎస్.ముదిరెడ్డిపల్లి, కమ్మయ్యగారిపల్లి, పెద్దనపల్లి, చిన్నన్నపల్లి, తమ్మినాయనపల్లి, తదితర గ్రామాల్లో రహదారులు అభివృద్ధికి నోచుకోలేక, ప్రజలు ఇబ్బందులు పడిన సంఘటనలు లేకపోలేదు ఈ విషయంపై పలుమార్లు ప్రజాప్రతినిధులకు ఉన్నతాధికారులకు తెలియజేసినను బూడిదలో పోసిన పన్నీర్ అయింది, ప్రస్తుతం నాయకులు ఓటర్లే మా దేవుళ్ళు ప్రజలే మా కుటుంబం అని, కళ్ళు బుల్లి మాటలు చెప్పే పాలకులు పల్లెలపై పూర్తిస్థాయిలో నిర్లక్ష్యం చేయడం పట్ల మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, గతంలో వేసిన రహదారులే అప్పటినుంచి ఇప్పటివరకు కంకరతో దర్శనమిస్తున్నాయని వాపోతున్నారు మారు మూల గ్రామాలలో మాత్రం చేసింది ఏమిటని ఓటర్లు గుర్తు చేస్తున్నారు, రహదారుల కోసం పలుమార్లు విన్నవించిన చేసింది శూన్యమే, దీంతో ఆయా గ్రామాలలో రవాణా సౌకర్యం లేక విద్య బుద్ధులు నేర్చుకోవలసిన విద్యార్థులు విద్యకు దూరం కావలసి వస్తుంది, వైద్య సేవల కోసం వర్షా కాలంలో కనీసం 108 గ్రామాల్లోకి వచ్చేకి ఇబ్బంది పడిన సంఘటనలు లేకపోలేదు ఐదేళ్లకు ఒకసారి మీగ్రామాలకు నేననే పాలకలను వదిలేసి అభివృద్ధి అనే ప్రశ్నతో అభ్యర్థులను హెచ్చరిస్తేనే భవిష్యత్తుకు అభివృద్ధి జరుగుతుందని ఆయా గ్రామాల ప్రజలు చర్చలు జరుగుతున్నట్లు వినికిడి, వినని పాలకులను వదిలేసి ప్రశ్నతో హెచ్చరిస్తేనే భవిష్యత్తుకు అభివృద్ధి జరుగుతుందని ఓటు అడిగే ప్రతి నాయకుడికి కాగితం ఇవ్వాలని.. సిద్ధమైనట్లు తెలుస్తుంది. అయితే మండలంలో రహదారులు వేయని నాయకుని వెంట వెళతారో లేక అనుకూలమైన రహదారి ప్రయాణానికి ప్రశ్నిస్తారో ఓటు వేసే ప్రజలే నిర్ణయించుకోవాలి.

బీజేపీ అభివృద్ధికి ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడు అండగా ఉంటుంది

విశాలాంధ్ర-ధర్మవరం: బీజేపీ అభివృద్ధికి ఆ పార్టీ గెలుపుకు ఎమ్మార్పీఎస్ ఎల్లప్పుడు అండగా ఉంటూ గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని జాతీయ నాయకులు ధర్మవరం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ నరేంద్ర బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ 30 ఎళ్లుగా తాము ఎమ్మార్పీఎస్‌కు అండగా ఉంటున్నామని 36 సంవత్సరాలుగా మా ఆవేదనను అర్థం చేసుకున్న ప్రధానమంత్రి మోడీ మాకు శుభవార్త తెలపడం చరిత్రలో కీలకమైనదని తెలిపారు. అంతేకాకుండా వరంగల్ సభలో ఇటీవల కృష్ణ మాదిగను ప్రధానమంత్రి కౌగిలించుకున్న ఘటన మాకెంతో సంతోషాన్ని, ధైర్యాన్ని ఇచ్చిందని, అందుకే జాతీయ స్థాయిలో తాము బిజెపికి అండగా ఉంటూ అన్ని విధాల గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ధర్మవరం నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్కు మా వంతుగా ప్రచారాలు నిర్వహించి మా ఎంఆర్పిఎస్ సంఘం ద్వారా కుటుంబాల ద్వారా వారికి ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని దీమాను వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ వర్గీకరణ కోసం సుప్రీంకోర్టు తీర్పు రిజర్వు చేయడం, మోదీ మాకు అండగా హామీ ఇస్తూ 86 రోజులు గడవకముందే మాటను నిలబెట్టుకున్న ఘనత ప్రధానమంత్రికే దక్కిందని తెలిపారు. జాతీయ స్థాయిలో ఏ ప్రధానమంత్రి చేయని సమస్యను పరిష్కరించడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. వర్గీకరణకు అండగా ఉండడం, సుప్రీంకోర్టు అండగా ఉండడం నిజంగా శుభ పరిమాణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు భూదప్ప, జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, అధికార ప్రతినిధి నాగభూషణం, నాయకులు రామాజీ పెద్దన్న వీర వరదరాజులు రాము, రామాంజి, సుధాకర్, పూజారి పెద్దన్న, రామకృష్ణ, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులు ఎప్పటికప్పుడు వైద్య చికిత్సలు పొందాలి

విశాలాంధ్ర-ధర్మవరం: గర్భవతులు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులలో/ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య చికిత్సలు పొందాలని డా. దిలీప్ కుమార్ పేర్కొన్నారు. అనంతరం వారు దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోపీఎంఎస్ఎంఏ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు వివిధ పరీక్షలను వారు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ హెచ్బి, బిపి, షుగర్, వీడిఆర్ఎల్, హెచ్బిఎస్, ఎజి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. తదుపరి గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలు పోషణ గురించి కూడా తెలియజేయడం జరిగిందని తెలిపారు. అనంతరం అవధూత మాదన్న ట్రస్ట్ వారిచే ఉచిత బోధన సౌకర్యమును వారు కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా డాక్టర్ దిలీప్ కుమార్ అవధూత మాదన్న ట్రస్ట్ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు రాజశేఖర్ రెడ్డి, జై తుస్సి, ఎమ్మెల్యే హెచ్ పి జ్యోతి, జై దుర్గ, పుష్ప, చరణ్య, అనిత, ఏఎన్ఎంలు నీరజాక్షి, శ్యామల, రేణుక, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభమైన పాదయాత్ర..

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజక వర్గంలో ఎన్డీఏఉమ్మడి కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవు కు మద్దతుగా గెలుపు కోసం జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక మధుసూదన్ రెడ్డి ధర్మవరం పట్టణంలో శివానగర్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత శివాలయములో పూజలు నిర్వహించారు. అనంతరం 6 నుండి 32 వ వార్డు వరకు తన పాదయాత్రను కొనసాగించారు. ఇంటింటా తిరుగుతూ ఎన్ డి ఏ కూటమి యొక్క మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. చిలకముకు ఆయా వార్డు ప్రజలుతండోపతండాలుగావచ్చి, హారతులతో,పూలదండలు బోకేలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం చిలక మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వమొస్తే వచ్చే లాభాల గురించి వారికి తెలిపారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి రౌడీయిజం భూ కబ్జాలు లేకుండా నియోజకవర్గ ప్రజలంతా అభివృద్ధి చెందాలి అంటే కచ్చితంగా ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవును అత్యధిక మెజార్టీతో గెలిపిస్తేనే సాధ్యమవుతుందన్నారు. నాటి వైసిపి పాలనలో రాష్ట్ర ప్రజలందరూ కూడా విసిగిపోయారని గద్దె దింపడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

రక్తదాత మధుకు అభినందన వెల్లువెరువ

విశాలాంధ్ర-ధర్మవరం: అనంతపురానికి చెందిన రామలక్ష్మి అనే అమ్మాయికి రక్తం తక్కువ కావడంతో ప్రభుత్వసూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అడ్మిషన్ కావడం జరిగింది. అమ్మాయి కుటుంబ సభ్యులు ఓ పాజిటివ్ రక్తం కావాలని వైద్యులకు తెలపగా, సోషల్ మీడియా ద్వారా రక్తబంధం ఆర్గనైజేషన్ సభ్యులు మధు వెను వెంటనే స్వచ్ఛందంగా అక్కడికి వెళ్లి రక్తాన్ని ఇవ్వడం జరిగింది. దీంతో ఆ కుటుంబ సభ్యులు మధుకి తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మధు మాట్లాడుతూ ఇప్పటికి తాను 12 సార్లు రక్తదానం చేయడం జరిగిందని. భవిష్యత్తులో కూడా ప్రతి మూడు నెలలకు ఒకసారి కచ్చితంగా రక్తదానం చేస్తామని తెలిపారు. తదుపరి రక్తబంధం ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్ తో పాటు సభ్యులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

టీడీపీ మాజీ వైస్ చైర్మన్ మృతి పట్ల పలువురు సంతాపం

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం మున్సిపల్ ఆఫీస్ టీడీపీ మాజీ వైస్ చైర్మన్ లద్దు బాబు అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, మాజీ మున్సిపల్ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు తోపాటు స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఉమ్మడి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని, ఇంటికి వచ్చి తమ సంతాపాన్ని తెలిపారు. ఆనాడు వైస్ చైర్మన్గా పట్టణ ప్రజలకు చేసిన సేవలను వివరించారు. లద్దు బాబు మృతి బాధాకరమని, ఆయన ఆశయ సాధనాలకు కృషి చేయాలని తెలిపారు.

అన్న ప్రసాద వితరణ దైవసేవతో సమానం

విశాలాంధ్ర-ధర్మవరం: అన్న ప్రసాద వితరణ అనేది దైవ సేవతో సమానమని యువర్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధులు వైకె శ్రీనివాసులు, రమేష్ బాబు, ఓవి. ప్రసాద్, సుకుమార్, శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా యువర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 300 మంది రోగులకు సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమ అన్న ప్రసాద దాతలుగా వినోద్ కుమార్ అండ్ సన్స్, రంగన్న వెంకటేష్ అండ్ సన్స్, సిరిగుప్ప సుబ్రహ్మణ్యం అండ్ సన్స్, ఏఎల్.కె కోటేశ్వరరావు అండ్ వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం యువర్స్ ఫౌండేషన్ వారు మాట్లాడుతూ ప్రతినెల రెండవ గురువారం ప్రభుత్వ వైద్యశాలలో ఇటువంటి అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడం మాకెంతో తృప్తిని ఇస్తోందని తెలిపారు. దాతల సహాయ సహకారములతోనే ఈ కార్యక్రమాన్ని యువర్ ఫౌండేషన్ చేపట్టడం జరిగిందని తెలిపారు. దాతలకు యువర్స్ ఫౌండేషన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ మాధవి మాట్లాడుతూ ఇప్పటికే యువర్ ఫౌండేషన్ వారు వివిధ రకాల సేవలు చేస్తూ జిల్లాస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకోవడం నిజంగా గర్వించదగ్గ విషయమని తెలిపారు. ముమ్ముందు మరిన్ని సేవలను పేదలకు అందించాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది రోగులు తరపున యువర్స్ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలు రోగులకు వరం లాగా మారాయని, దూర ప్రాంతాల నుండి వచ్చే గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

అక్రమం మద్యం పట్టివేత-ముగ్గురు అరెస్టు

విశాలాంధ్ర-పుట్టపర్తి: పుట్టపర్తిలో భారీఎత్తున మద్యం పట్టుకొని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితుల అరెస్ట్ చేసి ఆటోను సీజ్ చేసినట్లు పుట్టపర్తి సెబ్ డీఎస్పీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురువారం తెల్లవారుజామున పుట్టపర్తి నుంచి నల్లమాడకు వెళ్తున్న ఆటోలో 32 లీటర్ల మద్యం ఉన్నట్లు గుర్తించి సెబ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని ఆటోను సీజ్ చేశామని సబ్ డీఎస్పీ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగానే చిత్రావతి బ్రిడ్జిపై సెబ్ సీఐ కన్నయ్య, ఎస్సై రమణారెడ్డి తమ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహిస్తుండగా ఆటోలో వస్తున్నవ్యక్తుల కదలికలు అనుమానాస్పదంగా కనిపించడంతో ఆటోను క్షుణ్ణంగా తనిఖీ చేసి మద్యం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులకు ఎక్కడినుంచి మద్యం వచ్చిందన్నది దర్యాప్తులో తేలాల్సి ఉందని డీఎస్పీ సుబ్రహ్మణ్యం తెలిపారు.

వైసీపీ నుండి టీడీపీలోకి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండలంలో వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి 20 కుటుంబాల గురువారం చేరారు. మండలం పరిధిలోని కొడవగానిపల్లి వెసీపీకి చెందిన నారాయణ స్వామి, రమేష్, సత్తి, రవికుమార్, పూలబావయ్య, ఆంజనేయులు, రమణ, చెన్నకేశవులు, పవన్, ఎం.విశ్వనాథ్, టి.రవి, జి.చంద్రతోపాటు పలు కుటుంబాలు గురువారం పుట్టపర్తి పారీ కార్యాలయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. అలాగే మండల పరిధిలోని ఇండ్ల వెంకటం పల్లికి చెందిన పలు కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పార్టీ కండువావేసి పార్టీలో ఆహ్వానించారు. వాలంటీర్ సుష్మసంతోష్‌రెడ్డి, మంజునాథ్‌రెడ్డి, వెంకట్, నారాయణ, జయశంకర్, హనుమంత్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డితో పాటు పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. బాబు వస్తేనే రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు అధికారంలోకి వస్తేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని భావించి వైసీపీని వీడి పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. పుట్టపర్తిలో టీడీపీ అభ్యర్థి పల్లిసింధూరమ్మ గెలుపు తథ్యమన్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేస్తామని వారు తెలిపారు.

కౌన్సిలర్ తిరిగి సొంతగూటికి

విశాలాంధ్ర-పుట్టపర్తి : మూడో వార్డు వైసీపీ కౌన్సిలర్ కోళ్ల రమణ దంపతులు తిరిగి సొంత గూటికిచేరుకున్నారు. గురువారం పుట్టపర్తి మున్సిపాలిటీలో మూడో వార్డు వైసీపీ కౌన్సిలర్ కోళ్ల రమణ దంపతులతో పాటు పలు వైసీపీ కుటుంబాలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకుని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, మాజీ పుడా చైర్మన్ కడియాల సుధాకర్ నాయుడు, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి వైసీపీ నాయకుల చేరిక

విశాలాంధ్ర-ఓబులదేవరచెరువు రూరల్: పుట్టపర్తి నియోజకవర్గం ఓడి చెరువు మండలం వుంట్లవారిపల్లికి చెందిన పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పుట్టపర్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో ఓడి చెరువు మండలంలోని తిప్పేపల్లికి చెందిన 25 కుటుంబాలు టిడిపిలో చేరాయి. సింగిల్‌విండో మాజీ ప్రెసిడెంట్ ఉంట్ల మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రఘునాథ్ రెడ్డి, ఉపసర్పంచ్ వెంకటస్వామి రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి రామచంద్రారెడ్డి,లక్ష్మీపతి రెడ్డి,రామచంద్రారెడ్డి, రాఘవేంద్ర,వెంకట్రామిరెడ్డి, వై ఆదినారాయణ రెడ్డి, మండల మధు,సద్దా చలపతి తదితరులను పల్లె రఘునాథరెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా టీడీపీ లో చేరిన వారు మాట్లాడుతూ వైసిపి విధి విధానాలు నచ్చక టిడిపిలో చేరినట్లు వారు తెలిపారు.ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిచే విధంగా తామంత పని చేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజనుల చట్టాలపై మరణశాసనం రాస్తున్న ప్రభుత్వాన్ని సాగనంపుదాం..!

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురువారం ప్రముఖ గిరిజన ఉద్యమ నాయకుడు కేశవ నాయక్ ,పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు.జ ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజన చట్టాలు, సంక్షేమానికి మరణశాసనం రాసే విధంగా 27 సంక్షేమ కార్యక్రమాలను రద్దుచేసి గిరిజనులకు చాలా అన్యాయం చేశారని ఆరోపించారు. విదేశీ విద్యలోనూ ఎస్టీసబ్ ప్లాన్లలోనూ నిధులు లేక గిరిజనులు అభివృద్ధి లేక చాలా ఇబ్బంది పడుతున్నారని గిరిజనులకు అన్ని విధాల సహాయపడే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు.తాను మండలంలోని అనేక తండాల్లో పర్యటించి గిరిజనుల సమస్యలు తెలుసుకొని, రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలపై ఆరాతీసి మాట్లాడుతున్నారని గుర్తు చేశారు. తండాలకు మంచినీటి సౌకర్యం, విద్యుత్తు, రోడ్లు, విద్యకునోచుకోలేక గిరిపుత్రులు పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలలో ఉపాధ్యాయులు లేక పిల్లలు ఇబ్బంది పడుతున్నారని, తండాలు అభివృద్ధి లేక వెనుకబడి పోతున్నాయన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుంచి గిరిజనులకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేసినందున అధికారంలో ఉన్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి తెలుగుదేశం పార్టీని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పెనుకొండ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న సవితమను హిందూపురం ఎంపీ అభ్యర్థి పార్థసారదని ఎన్నుకోవాలని కోరారు మరల గిరిజనులకు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గురించి చంద్రబాబు నాయుడుతో చర్చించిన తర్వాతే టీడీపీకి మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు,మాజీ సర్పంచ్ చంద్రకాంతమ్మ, నారాయణనాయక్, రంజిత్‌నాయక్,గిరిజన నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ ఎంపీటీసీ టీడీపీలోకి

నియోజకవర్గ పరిధిలోని రొద్దం మండలం కంబాలపల్లి వైసీపీ ఎంపీటీసీ రమే ష్‌యాదవ్ వైసీపీని వీడి నియోజకవర్గ ఎ మ్మెల్యే అభ్యర్థి సవిత మ్మ సమక్షంలో తెలు గుదేశం పార్టీలోకి చేరారు. రమేష్‌తో పాటు మరో 17 కుటుంబాలు వైసీపీ వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరగా వారందరికీ కండువా కప్పి పార్టీలోకి సవితమ్మ ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎంపిటిసి రమేష్ యాదవ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంతో అభివృద్ధి శూన్యం రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని అందుకు సవితమ్మ నాయకత్వాన్ని బలపరుస్తూ వైసిపి పార్టీని విడి తెలుగుదేశం పార్టీలో చేరి సవితమ్మ నాయకత్వంలో పనిచేయాలని ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

మాదిగల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం ఆర్జే ప్రకాష్

విశాలాంధ్ర-పుట్టపర్తి : మాదిగ ఉప కులాలు అభివృద్ధి చెందాలంటే తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమవుతుందని దండోరా ఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షుడు ఆర్జే ప్రకాష్ మాదిగ పేర్కొన్నారు. గురువారం ఆయన పుట్టపర్తి లో కూటమి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి రోడ్ షోలో పాల్గొని ఆమెకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన పట్టణంలోని సాయి ఆరామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 29 శాసనసభ ఎస్సీ రిజర్వేషన్ స్థానాలు ఉండగా అందులో కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 10 సీట్లు మాత్రమే మాదిగలు కేటాయించి మిగిలినవన్నీ మాలలు కేటాయించడం దారుణమన్నారు. ఎస్సీ రిజర్వేషన్లు మాల, మాదిగ, రెల్లి కులాలు ఉండగా మాల సామాజిక వర్గానికి అధిక సీట్లు కేటాయిస్తూ సవతి ప్రేమ చూపుతోందని ఎద్దేవా చేశారు. టీడీపీ అత్యధిక స్థానాలు మాదిగలకు కేటాయించి తమకు న్యాయం చేసిందని అందుకే తమ సంపూర్ణ మద్దతు తెలుగుదేశం పార్టీకి తెలుపుతున్నామన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గం తిరుగుతూ తెలుగుదేశం మరియు జనసేన బిజెపి కూటమి అభ్యర్థులకు తమ మద్దతు ప్రకటిస్తూ ఎస్సీ సామాజిక వర్గాన్ని బలోపేతం చేస్తూ టిడిపికే గుంప గుత్తుగా ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా అమలులో ఉన్నటువంటి భారత రాజ్యాంగ కర్త అంబేద్కర్ విదేశీ విద్య పథకం పేరును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగనన్న విదేశీ విద్యగా మార్చడం దురదృష్టకరమన్నారు. గతంలో అనేక పార్టీలు అధికారంలోకి వచ్చిన ఏ పార్టీలు ఈ పథకం పేరు మార్చిన దాఖలాలు లేవన్నారు. ఈ కార్యక్రమంలో దండోరా ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి అక్కులప్ప, సత్యసాయి జిల్లా అధ్యక్షుడు జిసి. గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

మక్బూల్‌బాషకు మద్దతుగా ర్యాలీ చేపట్టిన డీకే బాబు

విశాలాంధ్ర-తలుపుల: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్బూల్ బాషాకు మద్దతుగా ఉప సర్పంచ్ రాయలసీమ సేవాదళ్ జోనల్ ఇంచార్జ్ అయిన డీకే బాబు గురువారం భారీర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి మండలం ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ సంద ర్భంగా వైసీపీ అభ్యర్థి మక్బూల్‌బాష మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందుతున్నాయన్నాడు. చంద్రబాబు ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఇవ్వకుండా ఎంతో మోసం చేశాడని, ఇప్పుడు మళ్లీ ఓటు ప్రజల వద్దకు అడగడానికి ఎలాంటి అర్హత లేదన్నారు. ప్రజలే ఓటుతో బుద్ధి చెప్తారని తెలియజేశారు. ముఖ్యమంత్రిపై అభిమానంతో తలుపుల ప్రజలు విపరీతమైన ఎండ కాస్తున్న తండోపతండాలుగా వచ్చే ఈ ర్యాలీని విజయవంతం చేసినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ అదేవిధంగా తమ పవిత్రమైన ఓటును ఎమ్మెల్యేగా ఫ్యాన్ గుర్తుకు తమకు ఎంపీ అభ్యర్థి అయిన శాంతమ్మకు ఓటు వేసి వేయించి గెలిపించాలన్నారు. సీఎంగా జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేయాలని ప్రజలను కోరారు. కదిరి ఎన్నికల ఇంచార్జ్ పూల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు.ఉపసర్పంచ్ డీకే బాబు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో వర్షాలు పడి పంటలు బాగా పండాయని ప్రస్తుతం చంద్రబాబు తిరుగుతుంటే పడే వర్షాలు కూడా పడకుండా మేఘాలు వెనక్కి వెళ్ళిపోతున్నాయని ఎద్దేవా చేశారు.చంద్రబాబుకు ఓటు వేస్తే మన రాష్ట్రం కట్టు కరువులోకి పోతుందని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, వజ్రం భాస్కర్ రెడ్డి, జడ్పిటిసి సుధారాణి, గిరి రెడ్డి, ఎంపీపీ రఫీ నాయక్, మండల కన్వీనర్ ఫయాజ్, అహ్మద్, వార్డు మెంబర్ సుభాన్, మౌలా రమేష్, ప్రభువర్ధన్, కార్యకర్తలు భారీగా ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 10 మే 2024

మద్యపాన నిషేధం గాలికి వదిలేసిన జగన్...జాబ్ క్యాలెండర్ పేరుతో బూటకపు మాటలు

విశాలాంధ్ర-గోరంట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలన్నీ గాలికి వదిలేసారని గురువారం గోరంట్ల పట్టణంలో జరిగిన రోడ్ షోలో మాజీ ఎంపీ నిమ్మల క్రిష్టప్ప మరియు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి బికే పార్థసారథి ,ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ,శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జీఎం శేఖర్ లు ఆరోపించారు, పట్టణంలోని కదిరి రోడ్డులో గల భారత్ పెట్రోలియం బంకు వద్ద నుండి గుమ్మయగారి పల్లి క్రాస్ వరకు రోడ్ షో నిర్వహించారు, ఈ సందర్భంగా గోరంట్ల పట్టణానికి చెందిన టిడిపి నాయకులు సింగిరెడ్డి పల్లి శ్రీనివాసులు,సోమశేఖర్,అంబే వెంకటేష్ లు యాపిల్ హారంతో ఘనంగా సన్మానం చేశారు, అలాగే టిడిపి జిల్లా కార్యదర్శి బీరె వేణుగోపాల్ రాయల్ ఆపిల్ హారంతో బీకే. పార్థసారధిని, సవితమ్మను, జీఎం శేఖర్ ను ఘనంగా సత్కరించారు,అదేవిధంగా జనసేన బిజెపి నాయకులు సోమ టీ స్టాల్ వద్ద ప్రధాన రహదారిలో ఆపిల్ హారంతో ఘన సన్మానం చేశారు, బస్టాండ్ సర్కిల్ నందు మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్ క్రేన్ వాహనం ద్వారా భారీ ఆపిల్ హారంతో స్వాగతం పలికారు, అలాగే హిందూపురం రోడ్డులో మాజీ వార్డు మెంబర్ పూల శ్రీనివాసులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భారీ ఆపిల్ హారంతో ఘనంగా సన్మానం చేశారు, అలాగే జగదీష్ నాయక్ లక్ష్మీబాయి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సవితమ్మకు, పార్థసారథికి పుల మాలలతో సత్కరించారు, రోడ్ షో గుమ్మయగారిపల్లి గ్రామంలో వరకూ సాగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని కేవలం బట్టలు నొక్కుతూ చిన్న అభివృద్ధి కూడా జరగలేదని ఆరోపించారు, గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో వేసిన బోర్లు రోడ్లు ప్రధాన రహదారులు అభివృద్ధి పనులు తప్ప వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలిపారు, ప్రతి ఒక్కరూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సాగనంపాలని సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఉమ్మడి జనసేన టిడిపి బిజెపి ప్రభుత్వం ఏర్పడేలా కృషి చేయాలని ఐకమత్యంగా ఓట్లు వేసి వేయించాలని కోరారు, ఈ సందర్భంగా అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహప్ప, పట్టణ కన్వీనర్ కక్కల రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ నిమ్మల విద్యా ధరణి యువ శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి బోర్వెల్ అశ్వర్ రెడ్డి, జయరాం,మైనార్టీ సహాయ కార్యదర్శి అజ్మతుల్లా, మల్లాపల్లి మొహమ్మద్, హసేన్ ఖాన్, గంగిరెడ్డి, బాలకృష్ణ చౌదరి, నీలకంఠారెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, చెన్నారెడ్డి, కన్నా రెడ్డి, ఉత్తమ రెడ్డి మాజీ సర్పంచ్ తిరుపాల్,పచ్చ సోమశేఖర్, పచ్చ అశోక్, నరేష్ యాదవ్, గుమ్మయగారిపల్లి ప్రకాష్, నాగభూషణం, మల్లాపల్లి ఫిరోజ్ అహ్మద్, మల్లాపల్లి శ్రీధర్, మాజీ ఎంపీటీసీ క్రిష్టప్ప నరసింహయ్య, మాది డీలర్ రాము టైలర్ లక్ష్మీనరసు కమ్మ హరి, నాగరాజు, హరిరాజు, వెంకటప్ప, గంగాద్రి ,హరి, శ్రీనివాసులు అశ్వర్ రెడ్డి శంకరప్ప, గట్టు చంద్రశేఖర్ రెడ్డి, నిమ్మల చంద్రశేఖర్, వృషభ దేవుడు, చాంద్ భాషా, సుబహాన్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, నూర్ మొహమ్మద్,ప్రభాకర్,నరసురామ్, బిజెపి నియోజకవర్గ అధ్యక్షులు బొట్టు శ్రీనివాసులు, మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, వెంకట చలం, నరేష్ కుమార్, జనసేన నాయకులు సురేష్ కుమార్, సంతోష్ వెంకటేష్, అనిల్ కుమార్ యాదవ్, తదితర నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమం టీడీపీకి రెండు కళ్లులాంటివి

విశాలాంధ్ర-పుట్టపర్తి: అభివృద్ధి సంక్షేమం తెలుగు దేశం పార్టీకి రెండు కళ్ళు లాంటివని టిడిపి యువనేత పల్లె వెంకట కృష్ణకిషోర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డికి మద్దతు గా రాచువారి పల్లి,కప్పలబండ పంచాయతీ పరిధిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యువనాయకు లు పల్లె వెంకటకృష్ణకిషోర్‌రెడ్డికి గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ బాణాసంచా కాల్చి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టీడీపీ యువ నాయకుడు పల్లె కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజల నడ్డి విరగడం ఖాయమని హెచ్చరించారు.రాష్ట్రంలో ప్రజలకు అభివృద్ధి చేయని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజా అభివృద్ధి చేసే తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి కూటమి అభ్యర్థి పల్లె సింధూర, హిందూపురం పార్లమెంటు టిడిపి ఉమ్మడి అభ్యర్థి పార్థసారథినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. చంద్రన్న ముఖ్యమంత్రి అయితే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు ఉపాధి లభిస్తాయి అన్నారు పుట్టపర్తి నియోజకవర్గంలో అవినీతి పాలన రాజ్యమేలు తోందని వాటికి చమర గీతం పాడాలని ఆయన పిలుపు నిచ్చారు. గత టిడిపి హయాంలో మాజీ మంత్రి పల్లె రఘు నాథ్ రెడ్డి చేసిన అభివృద్ధి తప్పితే, ప్రస్తుత వైసీపీఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి చేసిన అభివృద్ధి శూన్య మన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి వల్ల పుట్టపర్తి నియోజకవర్గానికి ప్రత్యేకంగా వచ్చింది మాత్రం వసూళ్ల సంస్కృతి అని గుర్తు చేశారు. ఇలాంటి సంస్కృతి పోవాలంటే టిడిపి అధికారంలోకి రావాలని మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని హెూటల్లో అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ఓటు చాలా పవిత్రమైనదని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వినియోగించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె. చెన్నకేశవులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భవిష్యత్తుతో పాటు మన పిల్లల భవిష్యత్తు కూడా బాగుండాలంటే కచ్చితంగా మన ఓటు వృధా చేయకుండా ప్రతిఒక్కరూ ఓటును జాగ్రత్తగా వినియోగించుకోవాలని తెలిపారు. కొంతమందికి ఓటు విలువ తెలియక ఓటును వృధా చేస్తున్నారని అది నేరం అన్నారు. ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన హక్కుల కోసం, మనందరి భవిష్యత్తు కోసం రాజ్యాంగం నిర్మించారని చెప్పారు. మనహక్కును మనం పొందాలంటే కచ్చితంగా మన ఓటు వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఓటు వినియోగంపై యువతి యువకులు తెలియని వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని అందుకు భారత్ ఎలక్షన్ కమిషన్ కూడా పూర్తిసహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఏది ఏమైనా ఎంత పని ఉన్నా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు మనకు వజ్రాయుధమని, దేశ భవిష్యత్తు కు పాటుపడే నాయకులను ఎన్నుకొని తద్వారా మనం దేశాభివృద్ధికి పాటుపడిన వారం అవుతామని, నోటా కు ఓటు వేయవద్దని మన ఓటు ఎంతో విలువైనదని ఓటు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ-రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: పోస్టల్ బ్యాలెట్ ఓటు ప్రక్రియను మూడు రోజులపాటు ఎన్నికల విధులలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులందరూ కూడా సద్వినియోగం చేసుకోవడం జరిగిందని రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవడం జరిగిందని ఈ ప్రక్రియ సజావుగా కొనసాగించడం జరిగిందని రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చివరి రోజు గురువారం పట్టణంలోని సంజయ్ నగర్ లో బిఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు ముగింపు ప్రక్రియ జరిగిందన్నారు. ఈ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వరకు పోలీసుల పహారా మధ్య సజావుగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ జరిగిందని తెలిపారు. ఇందులో ధర్మవరం నియోజకవర్గం విధులలో ఉన్నవారు 81 మంది తమ ఓటు హక్కును ఉపయోగించుకోవడం జరిగిందని తెలిపారు. . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్, ఉప ఎన్నికల తాసిల్దార్ షణ్ముఖ యాదవ్, ఎన్నికల అధికారులు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు అదేవిధంగా ఇంటి వద్దకే ఓట్ల నమోదు ప్రక్రియ కూడా పూర్తి కావడం జరిగిందని, ధర్మవరం నియోజకవర్గంలో 132 మంది దరఖాస్తు చేసుకోగా, అందులో 124 మంది ఓట్లను సద్వినియోగం చేసుకున్నారని, మృతులు 6 మంది, ఆబ్సెంట్లు 2 ఉన్నాయని తెలిపారు.

అధికారుల నిర్లక్ష్యానికి తాత్కాలిక ఉద్యోగి విద్యుదాఘాతంతో మృతి

విశాలాంధ్ర-అగళి : మండల పరిధిలోని ఆలూడి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యానికి విద్యుత్ షాక్ తో తాత్కాలిక ఉద్యోగి కంబదపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ (49) విద్యుత్ అఘాత్యాంతో గురువారం మృతి చెందాడు. ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఎగ్జి ఫీజు వేయడానికి స్తంభం పైకెక్కిన శ్రీనివాస్ పనులు చేసేందుకు తీగలు పట్టుకోగా విద్యుత్ ఘాతానికి గురై స్తంభం పైనే మృతి చెందాడు. ఆలూ డి పంచాయతీ లైన్ మాన్ మంజునాథ్ వద్ద సుమారు 4 సంవత్సరాలుగా శ్రీనివాస్ రోజు వారి కూలి ఇచ్చి పని చేయించుకొనే వారు. గురువారం ఉదయం 8:30 గంటల సమయంలో ఉగ్రప్ప పొలంలో 11కె.వి లైన్ ఎగ్జి ఫీజు పోయిందని నరసింహ రాజు అనే వ్యక్తి అతనిని పిలవగా సంబంధిత లైన్మెన్ మంజునాథ్ ను అడిగి ఎల్సి తీసుకొని శ్రీనివాస్ స్తంభం ఎక్కి తీగలను మరమ్మత్తు చేసే క్రమంలో వెంటనే విద్యుత్ సరఫరా కావడంతో విద్యుత్ ఘాతానికి గురై శ్రీనివాస్ అక్కడికక్కడే మృతి చెందాడు. పి. బ్యా డిగె ర పీ డర్ పరిధిలో సదరు లైన్మెన్ మంజునాథ్ ఎల్ సి కావాలని మరొక లైన్మెన్ ఈరే గౌడును ఫోన్లో సంప్రదించగా టీ.ఈరే గౌడ్ లైన్మెన్ నాకు ఇదివరకే ఎల్ సి తీసుకున్నానని పి. బ్యాడి గె ర విద్యుత్ సబ్ స్టేషన్ లో మూడు జంపర్ లు తీసేసినట్లు ఈరే గౌడ తెలిపాడు. లైన్ మాన్ మంజునాథ్ ఉన్నతాధికారులతో సంప్రదించకుండా లైన్ ఇన్స్పెక్టర్ గాని, అసిస్టెంట్ విద్యుత్ ఇంజనీర్లు గాని, షిఫ్ట్ ఆపరేటర్ ను గాని ఎల్ సి కావాలని అడగలేదు. అదే సమయంలోనే ఈరే గౌడ్ లైన్ మాన్ ఎల్సి తీసుకొని మరొక స్తంభం వద్ద ఎగ్జి ఫీజు వేయించి లైన్మెన్ మంజునాథకు కూడా ఎల్సి ఇచ్చిన విషయాన్ని మరిచిపోయి తన పని అయిందని ఎల్సి రిటర్న్ చేయాలని విద్యుత్ సరఫరా చేయాలని షిఫ్ట్ ఆపరేటర్ కు తెలిపాడు. లైన్మెన్ మంజునాథ్ కి ఇచ్చిన ఎల్సి మరచిపోవడంతో ఎగ్జి ఫీజు వేయడానికి స్తంభం పైకి ఎక్కిన శ్రీనివాస్ కు ఉన్నపలంగా విద్యుత్ సరఫరా కావడంతో ప్రమాదం జరిగింది.విద్యుత్ లైన్ మ్యాన్లు టి. ఈరే గౌడ, మంజునాథ్ లు చేసిన తప్పిదం వల్లే బాధ్యతారహితంగా విధులు నిర్లక్ష్యం చేయడంతోనే ప్రమాదం జరిగిందని ఏఈ చాంద్ బాషా తెలిపాడు. బంధువుల ఆగ్రహం: ట్రాన్స్కో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని శ్రీనివాస్ బంధువులు శాపనార్థాలు పెట్టారు. విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్ సి రిటర్న్ చేయటం వల్లే ప్రమాదం జరిగిందని ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా కొద్దిసేపు విద్యుత్ అధికారులు,బంధువుల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మడకశిర సీఐ రాజకుమార్ సంఘటన స్థలానికి చేరుకొని మృతుని భార్య ఉమాదేవి ఫిర్యాదు మేరకు విద్యుత్ అధికారులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అనంతరాజు: ఆలూడి గ్రామంలో విద్యుత్ ఘాతంలో మృతి చెందిన శ్రీనివాస్ కుటుంబాన్ని రొళ్ళ జడ్పిటిసి,మడకశిర అసెంబ్లీ ఇన్చార్జ్ అనంతరాజు కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో భార్య ఉమాదేవి కుమారులు వన్నెష్, నగేష్,వసంత కుమార్ లు కన్నీరు మున్నీరయ్యారు. బాధిత కుటుంబాన్ని పార్టీ పరంగా ఆర్థికంగా ఆదుకుంటామని అనంతరాజు కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

మా హయాంలో ఇంటింటా అభివృద్ధి -కళ్యాణదుర్గం ప్రచార సభలో సీఎం జగన్

విశాలాంధ్ర- కళ్యాణదుర్గం: ఈనెల 13న జరిగే ఎన్నికలు ఐదేళ్ల భవిష్యత్ నిర్దేశి స్తాయని సీఎం జగన్ అన్నారు. గురువారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం లో ఎన్నికల ప్రచార సభలో పాల్గొని ఆయన ప్రసంగించారు. జగన్?కు ఓటేస్తే పథకాలు కొనసాగింపుతో పాటు ఇంటింటా అభివృద్ధి జరుగుతుందని, పొరపాటున బాబుకు ఓటేస్తే.. పథకాలు ముగింపే అన్నారు. 59 నెలల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. మేనిఫెస్టోలోని 99శాతం హామీలు నెరవేర్చామని, 2.31లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని గుర్తుచేశారు. అక్కచెల్లెమ్మలకు నేరుగా రూ. 2.70 లక్షల కోట్లు ఇచ్చామని, మేనిఫెస్టోను చెత్త బుట్టలో వేసిన రోజులు గతంలో చూశామన్నారు. మేనిఫెస్టోకు, విశ్వసనీయతకు అర్థం చెప్పింది మీ బిడ్డ జగనే అన్నారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలు మా ర్చామని, అక్కాచెల్లెమ్మల కోసం ఆసరా, సున్నావడ్డీ, చేయూత పథకాలు అమలు చేశామన్నారు. అక్కాచెల్లెమ్మల కోసం కాపునేస్తం, ఈబీసీ నేస్తం అమలు చేస్తున్నామన్నారు.వారి పేరుపై 31 లక్షల ఇళ్ల పట్టాలిచ్చామని, అందులో 22 లక్షల ఇళ్లు కడుతున్నామన్నారు. ఎప్పుడైనా ఇంత మంచి జరిగిందా? అని ప్రశ్నించారు. అవ్వాతాతలకు ఇంటి వద్దకే రూ.3వేల పెన్షన్,పౌరసేవలు, సంక్షేమ పథకాలు అందించమన్నారు. పెట్టుబడి సాయంతో రైతన్నకు తోడుగా ఉన్నామను, రైతులకు పగటిపూటే 9 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు.సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తున్నామని, పేదవాడి ఆరోగ్యం కోసం ఇంతగా పరితపించిన ప్రభుత్వం ఉందా? అని అడిగారు. 14 ఏళ్లు సీఎంగా చేశానని చెప్పుకునే చంద్రబాబు ఏం చేశాడు?, చంద్రబాబు పేరు చెప్తే ఒక్క పథకమైనా గుర్తుకొస్తుందా? అన్నారు. 2014లో ఆయన చేసిన మోసాలు గుర్తున్నాయా? అన్నారు.రైతు రుణమాఫీ చేస్తానన్నాడు చేశాడా?, పొదుపు సంఘాల రుణాలు మాఫీ అన్నాడు చేశాడా? అని నిలదీశారు. ఆడబిడ్డ పుడితే రూ.25వేలు డిపాజిట్ చేస్తానన్నాడు..చేశాడా?-ఇంటింటికీ జాబు..లేదంటే నిరుద్యోగ భృతి అన్నాడు.. ఇచ్చాడా? అని గుర్తుచేశారు. పేదలకు 3 సెంట్ల స్థలం అన్నాడు.. సెంటు స్థలమైనా ఇచ్చాడా? , సింగపూర్‌ను మించి అభివృద్ధి చేస్తానన్నాడు.. చేశాడా అన్నారు. ప్రతి నగరంలో హైటెక్ సిటీ నిర్మిస్తానన్నాడు.. నిర్మించాడా? మళ్లీ ఇప్పుడు కొత్తకొత్త మోసాలతో వస్తున్నారు.. నమ్ముతారా? అన్నారు. చంద్రబాబు సూపర్ సిక్స్. సెవెన్ అంటున్నాడు.. నమ్ముతారా? అన్నారు. 175కు 175 అసెంబ్లీ, 25కు 25 ఎంపీ సీట్లు గెలవాల్సిందేనని, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా రంగయ్యను, అనంతపురం ఎంపీ అభ్యర్థిగా శంకర్ నారాయణ గెలిపించాలని అభ్యర్థించారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎల్. ఎం. మోహన్ రెడ్డి , వైసీపీ నాయకులు బోయతిప్పేస్వామి, ఉమామహేశ్వర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వార్డు కౌన్సిలర్ తిరిగి సొంతగూటికి

విశాలాంధ్ర-పుట్టపర్తి: మూడో వార్డు వైసీపీ కౌన్సిలర్ కోళ్ల రమణ దంపతులు తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. గురువారం పుట్టపర్తి మున్సిపాలిటీలో మూడో వార్డు వైసిపి కౌన్సిలర్ కోళ్ల రమణ దంపతులతో పాటు వలు వైసీపీ కుటుంబాలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువా కప్పుకుని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, మాజీ పుడా చైర్మన్ కడియాల సుధాకర్ నాయుడు, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

నిజమైన స్థానికున్ని నేనే ఎమ్మెల్యే అభ్యర్థి ఇనాయతుల్లా..



విశాలాంధ్ర-లేపాక్షి : నిరంతరం ప్రజలకు మాయమాటలు చెప్పి నిలువునా ముంచేసిన పార్టీ వైఎస్ఆర్సిపి అని అబద్ధాలతో అధికారాల్లోకి రావాలని చూస్తున్న చంద్రబాబు నాయుడు మాటలు ప్రజలు నమ్మరని హిందూపురం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఇనాయతుల్లా అవగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం లేపాక్షి లో ఆయన ప్రచారం నిర్వహించారు. భారీగా మైనార్టీ నాయకులు ఆయనకి స్వాగతం పలికారు బాణాసంచా పేల్చే తమ మద్దతును తెలియజేశారు. అభ్యర్థి ఇంటింటికి ఓట్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన లేపాక్షి సభలో మాట్లాడుతూ ప్రతిపక్షాలు అధికార పక్షం పై నిప్పులు జరిగారు. ఈరోజు కోట్లాది రూపాయలు డబ్బులు పంచుతున్న ఈ పార్టీలో ఎంత అవినీతిలో కోరుకుపోయాయో ప్రజలే మేల్కోవాలన్నారు. వారు ఇచ్చే ప్రతి డబ్బు తీసుకొని హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకుడు దాదా పీర్ లేపాక్షి కాంగ్రెస్ నాయకుడు సదురుద్దీన్ ఖాన్ బాబా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కురబలందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకండి

ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులు బాలకృష్ణ - పార్థసారథి

విశాలాంధ్ర-హిందూపురం : పట్టణంలోని జెవిఎస్ కళ్యాణ మండపంలో గురువారం ఎమ్మెల్యే లెజెండ్ నందమూరి బాలకృష్ణ, ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారథి సమక్షంలో కురుబల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కురుబ కులస్తులు అత్యధికంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ, పార్థసారథి మాట్లాడుతూ, 1983 నుండి తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి కురబ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు తెలుగుదేశానికి మద్దతు పలుకుతున్నారని, అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని, ఇచ్చిన మాట ప్రకారం నమ్మకానికి మారుపెరుగా కులబ కులస్తులు నిలబడతారని, ఆ మాట ప్రకారం తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికి తమ అమూల్యమైన రెండు ఓట్లను ఎమ్మెల్యే అభ్యర్థికి ఒకటి, ఎంపీ అభ్యర్థికి ఒకటి, రెండు ఓట్లను సైకిల్ గుర్తుకు వేసి వేయించి అత్యధిక మెజార్టీ రావడానికి కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కురుబ సామాజిక వర్గానికి చెందిన నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణకు కమ్మడి బహుకరించి గొర్రె పిల్లను జ్ఞాపకగా అందించారు. ఈ కార్యక్రమంలో కురుబ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గర్భిణీలు విధిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారం డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్ నాయక్ 40 మంది గర్భిణి స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వారికి చేయవలసిన రక్తపరిక్షలు బి పి లాంటి పరీక్షలు చేసి మందులు మాత్రలు అందచేశారు. అనంతరం ఒక సమావేశం నిర్వహించి వారికి ఆరోగ్య అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ నాగరంగయ్య మాట్లాడుతూ గర్భిణీలు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని వేళకు సరిగా పోషకాహారం తీసుకోవాలని తగినంత విశ్రాంతి తో పాటు తగిన వ్యాయమం చేయాలని డాక్టర్ల సలహాలు సూచనలు తప్పక పాటించాలని సూచించారు. రాకెట్ల ఆరోగ్య కేంద్రంలో కాన్పులు చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది సునీత జినాతున్నీసా, రాణీ, ఫార్మసీస్ట్ మంగమ్మ,భగవాన్ దాస్ పాల్గొన్నారు.

మాత, శిశు మరణాలను నివారించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: మాత శిశు మరణాలను పూర్తిగా నివారించ దానికి వైద్య సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యాధుల నివారణ కార్యక్రమాల అధికారి డాక్టర్ (డిఐఓ) యుగంధర్ తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి (సిహెచ్సి)లో పిపి యూనిట్‌లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాత శిశు సంరక్షణ సేవలోవినియోగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాత శిశు సంరక్షణ సేవలు విధంగా నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మరియు ఆశ కార్యకర్తలు ఆరోగ్య పరిరక్షకులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మాత శిశు సంరక్షణ యొక్క సేవలను అందించాలని తెలిపారు. పిల్లలకు అన్ని రకాలైన వ్యాధి నిరోధక టీకాలను వేయాలని ఆదేశించారు. మాత, శిశు మరణాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పిపి యూనిట్ వైద్య అధికారులు డాక్టర్ వనిత, షాహిదా, పాల్తూరు పీహెచ్సీ ఎంవో డాక్టర్ బి. అరుణ్ కుమార్, జిల్లా కార్యాలయం నుంచి వచ్చిన ఎంపీహెచ్ఈఓ శ్రీరాములు,లక్ష్మన్న, యశోద, హేమలత హెల్త్ ఎడ్యుకేటర్ సుబ్రమణ్యం,తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలోకి చేరిక

విశాలాంధ్ర-పెనుకొండ: నియోజకవర్గ పరిధిలోని రొద్దం మండలం కంబాలపల్లి వైసీపీ ఎంపీటీసీ రమేష్ యాదవ్ వైసీపీ పార్టీ వీడి పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. రమేష్ తో పాటు మరో 17 కుటుంబాలు వైసిపి పార్టీ వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరగా వారందరికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సవితమ్మ ఈ సందర్భంగా ఎంపిటిసి రమేష్ యాదవ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంతో అభివృద్ధి శూన్యం రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని అందుకు సవితమ్మ నాయకత్వాన్ని బలపరుస్తూ వైసిపి పార్టీని విడి తెలుగుదేశం పార్టీలో చేరి సవితమ్మ నాయకత్వంలో పనిచేయాలని ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.